# "ఏం చేయగలం!"

రచన: ఉవ్వి

"ఇదిగో! చూసావూ! ప్రతివాడూ అడ్డమైన మాటలూ అంటున్నారు! నిన్న సాయంత్రం నేను క్లబ్బుకి వెళ్ళేటప్పటికి, అందరూ నావైపు వింతమృగాన్ని చూసినట్టు, చూడటము మొదలెట్టారు. సత్యం చెప్పాడు... నన్నుగురించి, నిన్నుగురించి మాట్లాడుతున్నారట. ఏమిటి తెలుసా? నువ్వు నాభార్యవి కావని, తెనాలి బోగందానివనీను...నాతో లేచి వచ్చావనీ...ఏమిటీ పుకార్లు? వీటిని అరికట్టటం ఎట్టా?"

"లోకులను కట్టటం ఎట్టా చెప్పండి? ఎవడికిష్టమొచ్చినట్టు వాడు క్రేల్తాడాయ! ఎవరినంటున్నదీ, ఎందుకంటున్నదీ, కొంతయినా ఆలోచించకుండా, నాలికకు అడ్డంలేకుండా వాగుతారు. మనమే వూరుకోవాలి. ఏంచేయగలం చెప్పండి?"

"ఏం చేయగలమేమిటి? నీముఖం వూళ్ళో ప్రతి దద్దమ్మ, కానీ కన్నా కొరవగాని ప్రతి ఛండాలుడు, నువ్వు నాపెళ్ళానివి కావనీ, పోనీ పెళ్ళాం కాకపోతే పోయావు! బోగం దానివిటు...చెప్పుతీసుకుని కొట్టద్దూ! ఎంత నోరయినా హద్దూ పద్దూ వుండాలి!"

"అవునండీ! వాళ్లన్నంత మాత్రాన నేనయ్యానా, పెట్టానా! అని, అని వాళ్ళ నోళ్ళు నొప్పిపుట్టుతాయి. ఈవూరికి కొత్తగా వచ్చాం కదా మన్నము మాత్రము ఏంచేయగలం?"

"మళ్లీ అదేమాటంటావు? ఏ చేయగలమేమిటి? ఏది ఒకటి చేయాలి! ఏటిలోపడాలి! నా పెళ్లాన్ని పట్టుకుని, బోగంది, అని నానా మాటలూ అంటూంటే, చాతకాని దద్దమ్మ మళ్లే వూరుకుంటానా? నాకు పౌరుషంలేదూ! మొగాడినికానూ! ఈసారి అననీ, ఎముకలు విరగగొడుతాను,"

"అలా అన్నారు బాగుంది. మీ పౌరుషం, బలం చూపించి, వాళ్ల నోళ్లు మూయించండి! నన్ను తిటితే లాభమేముందీ?"

"అదికాదు! విన్నావూ! నవ్వు చేయవలసిన పని చాలావుంది, వాళ్లందరూ అలా అనటానికి కారణం లేకపోలేదు. నువ్వు మరిసాని దానిలాగున తయారవుతావయ్య. ఆ వాల్జడ! ఆ లోలాకులు చూస్తే అట్టా అనుకోరు! సాధారణ సంసార స్త్రీ మళ్లే వుండాలి! అల్లాగే ప్రవర్తించాలి జాగ్రత్త."

"అంటే ముప్ఫయి ఏళ్ల ముసలిదాని మళ్లే తయారవమంటారా? నావల్లకాదు."

"వల్లకాదూ! ముండ! తంతాను!"

"పదేపదే ముండని మీరే అంటే వూళ్ళోవాళ్లనరూ!"

"నే చెప్పినట్టు వింటావా వినవా?"

"వాల్జడలేసి ముడివేసుకో తీసు, చుట్టుకోనూ లేను, లోలాకులుండాలి.ఆపైన మీయిష్టం"

"నే చెప్పినట్టు వింటావా?"

"........."

"ఇదిగో! నిన్నే! చెప్పు!"

"........."

"మాట్లాడవేం ?"

"........."

"ఓసి! ముండా! అంత కొవ్వెక్కిందే!"

"ఏమిటి? పదేపదే ముండ అంటావు?"

"ముండంటే నీకు కోపంటే!"

"ఊళ్లోవాళ్లంటే నీకు కోంప వచ్చిందేం? నువ్వేనచ్చా?"

"మీ రనాలని చెప్పలేను?"

"నావల్ల కాదబ్బా! ఈ బాధలన్నీ నేను భరించలేను. ఆ కమ్మాయిన ఎంత ప్రేమతో వుంచుకున్నాడు! నే నాయన దగ్గరకే పోతా!"